

# విజయవాడ వార్త

## పన్ను చెల్లింపులు అధికారిక వెబ్‌సైట్,క్యాష్ కౌంటర్లలో మాత్రమే చెల్లించండి : కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** నగర ప్రజలు పన్ను చెల్లింపులు కేవలం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లు లేదా క్యాష్ కౌంటర్లలో మాత్రమే చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. 'నేను విఎంసి సిబ్బంది...నా ఫోన్ పేకి టాక్స్ డబ్బులు కట్టండి' అని ఎవరైనా అడిగితే వారి ఖాతాల్లోకి పన్ను చెల్లింపులు చేయద్దని,కేవలం అధికారిక వెబ్‌సైట్‌లు డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.సిడిఎంఎ. ఎపి.జివోవి. ఇన్ లేదా డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.అవర్‌విఎంసి.ఓఆర్‌జి లేదా మన మిత్ర వాట్స్ అప్ నెంబర్ 9552300009 ద్వారా లేదా పురమిత్ర యాప్ లేదా నగరపాలక సంస్థ వారి క్యాష్ కౌంటర్లు ఉన్న సర్కిల్-1 కార్యాలయం చిట్టినగర్,హౌసింగ్‌బోర్డు కాలని,నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం,సర్కిల్-2 కార్యాలయం సత్యన్నారాయణపురం, పాయకాపురం, సింగ్‌నగర్,సర్కిల్-3 కార్యాలయం పటమట,స్టెల్లా కాలేజి,సాయిబాబా గుడి వద్ద,గుణదల,కృష్ణలంక ప్రాంతాల్లోని 14 క్యాష్ కౌంటర్లలో మాత్రమే పన్నులు చెల్లించాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇతరుల చేతిలో మోసపోవద్దని కోరారు.

## విద్యార్థులపై ఎలుకలు దాడి ఘటన పై ఎంపి కేశినేని చిన్ని తీవ్ర ఆగ్రహం



**ఎ కొండూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ (కెజిబివి) బాలికల విద్యాలయంలో బాలికలపై ఎలుకలు దాడిచేసి గాయపర్చిన సంఘటన పట్ల విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్రంగా స్పందించారు. ఎన్‌టిఆర్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో విజయవాడ డాక్టర్ ఎం.సుహాసినితో ఢిల్లీ నుండి ఫోన్‌లో మాట్లాడి గాయపడ్డ బాలికలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని వెంటనే వసతి గృహంలో ఎలుకల నివారణకు శాశ్విత పరిష్కారంతో పాటు హాస్టల్ భవనాలను రిపేర్లు చేయించాలని అధికారులకు ఎంపి చిన్ని ఆదేశించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రిన్సిపాల్ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపి చిన్ని హుకుం జారీ చేశారు.

## పోలీసుల సైకిల్ యాత్ర వలన యువతలో చైతన్యం వచ్చింది : హోం మంత్రి అనిత

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** విజయవాడ సిపి రాజశేఖరబాబు తదవితరుల సైకిల్ యాత్రతో ప్రజలు,యువత డ్రగ్స్ బారిన పడకూడదనే చైతన్యం వచ్చిందని రాష్ట్ర హోం మంత్రి వి.అనిత పేర్కొన్నారు.డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలనే సదుద్దేశ్యంతో సిపి రాజశేఖరబాబు నేతృత్వంలో నిర్వహిస్తున్న డ్రగ్స్ పై దండయాత్ర 18వ రోజు ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో అత్యంత వైభవంగా సాగింది. ఈ ర్యాలీ ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లోని గద్ద బొమ్మ సెంటర్ నుండి అత్యంత ఘనంగా ప్రారంభమై గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ నందు భారీ సభను నిర్వహించారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ సిపి రాజశేఖరబాబు తన టీంను సైకిల్ ఎక్కించి పరుగులు పెట్టిస్తుండగా,ఈగల్ టీం ద్వారా రవికృష్ణ డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారని, ఈ ఐదుగురు అధికారులు సెలిబ్రిటీ అనే పదాన్ని భుజాలపై ఎత్తుకుని 18 రోజులుగా ఇళ్ళు,వాకిలీ వదిలి ఇప్పటి వరకు 227 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశారన్నారు.ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పోలీసు,సుజనా ఫౌండేషన్ అధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.డ్రగ్స్ బారిన పడకుండా యువత జీవితాలు కాపాడేలా పోలీసులు ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఐదుగురు మహిళా పోలీసులు సైకిల్ యాత్ర ద్వారా సెలబ్రిటీలుగా మారారని, పోలీసులు సామాజిక భాధ్యతతో అవగాహన కల్పించే కార్యక్రమాల్లో ఎల్లపు ఏదూ ముందుంటారని తెలిపారు. పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి మాట్లాడుతూ గాంధీ పేరుతో ఉన్న స్కూల్,కళాశాలలో నేడు అవగాహనా సదస్సును పెట్టామని, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలను అందరూ తెలుసుకోవాలని, డ్రగ్స్‌కు బానిసలైతే వారొక్కరే కాదు...వారి కుటుంబాలు,తరాలు కూడా నాశనమవుతాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికలో వస్తున్న మార్పులను గమనించాలన్నారు. ఈ దేశం,ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే..ప్రతి ఒక్కరు భాధ్యతతో వ్యవహరించాలి,గంజాయి, డ్రగ్స్‌పై ఎక్కడ ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు అందించాలన్నారు. ప్రభుత్వం,పోలీసులు ఎన్ని చేసినా...ప్రజల్లో మార్పు వస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. సిపి రాజశేఖరబాబు మాట్లాడుతూ డ్రగ్స్‌పై దండయాత్రను జనవరి 27న హోంమంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని, నేటికి 18వ రోజని, వెళ్ళిన ప్రతి చోట ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ యాత్ర ప్రజల ఆకాంక్షల నుంచి, కన్నతల్లి కడుపుకోత నుంచి,పుట్టిన యాత్రని, పిల్లల భవిష్యత్తును నిర్దేశించే యాత్ర కాబట్టి...ఎక్కడ చూసినా మహిళలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారన్నారు. డ్రగ్స్ పై మహా సంగ్రామం ప్రకటించి,సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చాలా వరకు నియంత్రించామన్నారు. 10 వేలకు పైగా సిసి కెమేరాలు,డ్రోన్స్, ఇతర సాంకేతిక పథకాల ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నామన్నారు. నేరస్థుడు ఎక్కడ ఉన్నా...మనకు అలెర్టు కావాలనేది సిఎం చంద్రబాబు ఆకాంక్షని, అది అక్షరాలా అమలు చేస్తూ యన్టీఆర్ జిల్లాలో పోలీసింగ్ జరుగుతోందన్నారు. సుజనా ఫౌండేషన్ ద్వారా 30 లక్షలతో వెయ్యి సిసి కెమేరాలను సుజనా చౌదరి మాకు ప్రోత్సహించారని పేర్కొన్నారు. కేవలం ఇది సైకిల్ యాత్ర మాత్రమే కాదు..ఆచరణ యోగ్యంగా 29 కార్యక్రమాలు పెట్టామని, బస్సులు,లాడ్జీలు,ట్రాన్స్‌పోర్టు కంపెనీలు,బంక్‌ల చెకింగ్‌లను చేపట్టామన్నారు. కార్డన్స్ సెర్చ్ ఆపరేషన్లు చేశామని,ప్రజల్లో మార్పుకు కృషి చేస్తున్నామన్నారు. 2700 మంది గంజాయి బ్యాచ్‌లను అరెస్ట్ చేశామన్నారు. ఆ తర్వాత వారి నడవడికపైనా దృష్టి పెట్టామని, విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 109 మందిని కౌన్సిలింగ్ సెంటర్లకు పంపించి మార్పు తెచ్చామన్నారు.ఈ మధ్య కాలంలో ఎనిమిదేళ్ళ కుర్రాడు 1972కు ఇటీవల కాల్ చేసి, నలుగురు అన్నలు గంజాయి తాగుతున్నారని సమాచారం ఇచ్చారని, వెంటనే ఆ నలుగురిని అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నామని,ఇదే స్ఫూర్తితో ప్రజలు కూడా తమకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు చెప్పాలని ఆయన కోరారు. సుజనా చౌదరి ఫౌండేషన్ సహకారంతో నేడు ఈ కార్యక్రమం జరుగుతుందని,మార్చి 1వ తేదీన డ్రగ్స్‌పై దండయాత్ర ముగింపు సభ నిర్వహిస్తామని, ఈ అవగాహన యాత్రలు,సదస్సులకు సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్యార్థులతో నేను సైతం భాధ్యత కలిగిన పౌరునిగా మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం అంటూ అందరితో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు షిరీన్ బేగం,కెజివి సరిత,ఏడిసిపిలు,ఏసిపిలు,అధికారులు,సిబ్బంది,భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నికలు

### -రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు 143 మంది -ఈ నెల 16 నుంచి కౌంటింగ్

**విజయవాడకార్పొరేషన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు శుక్రవారం ముగిసాయి. పోటీలో ఉన్న అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 143 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల్లో పోటీ చేశారు. ఉదయం 10.30 నిమిషాల నుండి ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటలకు ముగిసింది.ఎన్నిలల్లో పోటీలో నిలబడిన అభ్యర్థులతో పాటు పలువురు న్యాయవాదులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ నెల 16న అమరావతి లోని ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఆవరణలో కౌంటింగ్ మొదలవుతుందని న్యాయవాద వర్గాలు తెలిపాయి.



## నిర్మాణ దశలో ఉన్న నూతన గృహాలు ఉగాది నాటికి పూర్తి చేయాలి

**కంచికచర్ల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఉగాది నాటికి నూతన నిర్మాణంలో నున్న గృహాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని ఆయా లబ్ధిదారులకు కంచికచర్ల ఎంపీడీవో శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో గల ఒకటి మరియు నాలుగ లే అవుట్‌లో గల హౌసింగ్ కాలనీ నందు నూతనంగా నిర్మాణంలో గల నూతన గృహాలను శుక్రవారం హౌసింగ్ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్‌లతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో ఎంపీడీవో మాట్లాడుతూ ఉగాది నాటికి 744 ఇల్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ బీసీలకు 50000 అదనంగా అదే ఎస్టీలకు 75000 అదనంగా ప్రభుత్వం అందజేయనున్నట్లు వాటిని ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీలు తప్పనిసరిగా ఆ నిధులను వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు. ఉగాది నాటికి అన్ని ఇల్లు పూర్తి చేయరని లబ్ధిదారు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.



## కెజిబివిలో మౌలిక వసతులు సమస్యలపై ఎమ్మెల్యే కొలికపూడి విద్యాశాఖ అధికారులతో సమీక్ష

**ఎ కొండూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల కేంద్రంలోని కెజిబివి బాలికల విద్యాలయంలో బాలికలపై ఎలుకలు దాడిచేసి గాయపర్చడం చాలా బాధకరమని ఇటువంటి హృదయ విదారక సంఘటనలు జరగడం వసతి గృహ సిబ్బంది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తీవ్రంగా ఆక్షేపించారు. పేద వర్గాలకు చెందిన బాలికలు విద్య ద్వారా భవిష్యత్తు బాగు కోసం వసతి గృహాల్లో చదువుకోవడం ఆ బాలికలపై హాస్టల్లో ఎకుకలు దాడి చేసి గాయపర్చడం ఏ మాత్రం సహించరాని విషయమని ఎమ్మెల్యే శ్రీనివాసరావు ఆగ్రహించారు. ఈ ఎలుకల దాడికి సంబంధించి ఎమ్మెల్యే శ్రీనివాసరావు తిరువూరులోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని కెజిబివిల్లో మౌలిక సదుపాయాలు వివిధ సమస్యల పరిష్కారంపై విద్యాశాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా విద్యాధికారి చంద్రకళ సర్వ శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రజని కుమారి పాల్గొన్నారు.



## టీటీడీకి నెయ్యి సరఫరా ఆరోపణలు పచ్చి అబద్ధం

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త :** చట్టపరమైన చర్యలకు వెనకాడబోం హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జే సాంబమూర్తి తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా చేసినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సాక్షిమీడియా చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధమని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జే సాంబమూర్తి తెలిపారు. ఇందాపూర్ డెయిరీతో తమకు ఎటువంటి సంస్థాగత సంబంధం లేదని, కేవలం కొన్ని పాల ఉత్పత్తుల కొనుగోలుకు మాత్రమే ఒప్పందం ఉందన్నారు. కంపెనీ ప్రతిష్టను దెబ్బతీస్తూ మా వ్యాపారానికి, రైతులకు, వినియోగదారులకు నష్టం కలిగిస్తున్న ప్రతి వ్యక్తి, సంస్థపై పరువు నష్టం దావా వేస్తామన్నారు.

## పోలీసువారి సూచనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

**పెనమలూరు ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** శ్రీరామలింగేశ్వర స్వామివారి దేవస్థానము నందు 14 నుండి 17వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో ఎవరైనా హద్దులు మీరిన, యువత దారితప్పి ప్రవర్తించిన అల్లర్లు రేపిన, చట్టవ్యతిరేకచర్యలకు పాల్పడిన అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన,పోలీసువారి సూచనలను అతిక్రమించిన దారితప్పిన వారెంతటివారైన భక్తులకు అసౌకర్యం కలిగించిన వారెలాంటి వారైనా వారికి పోలీసు ట్రీట్మెంట్ తప్పదని కృష్ణాజిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ విద్యాసాగర్ నాయుడు హెచ్చరించారు.శుక్రవారం యనమలకుదురు లో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయానికి ఆయన విచ్చేసి మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 750మంది రక్షకభటులను నియమించి పటిష్టమైన భద్రతాచర్యలు తీసుకున్నామని తెలిపారు.డ్రోన్ ఏఐ కెమెరాలతో ఎప్పటికప్పుడు భక్తులను అంచనావేసి ఇబ్బందులకు గురికాకుండా పర్యవేక్షిస్తారని తెలిపారు.అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని సూచించారు.డిఎస్‌పి చలసాని శ్రీనివాస్,పెనమలూరు సిఐ వెంకటరమణ, ఎస్ఐ లు పాల్గొని ఆలయంలోని క్యూలైన్లను పరిశీలించి తీసుకోవలసిన జాగ్రత్తలు,తగు సూచనలు సలహాలు తెలియజేసారు.ఆలయనిర్వాహక అభివృద్ధి దాత శ్రీ సంగా నరసింహరావు, కార్యనిర్వాహణాధికారి యన్.భవాని సిబ్బంది పాల్గొన్నారు.



## రహదారుల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**కంకిపాడు ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** రహదారులు అభివృద్ధి చేయాలంటే అది ఒక్క తెలుగుదేశంపార్టీకే సాధ్యపడుతుందని పెనమలూరు నియోజకవర్గ శాశనసభ్యులు బోడేప్రసాద్ అన్నారు.కంకిపాడు మండలంలోని ఉప్పులూరు గ్రామంలో రవీస్ కాలువపై నిర్మించిన వంతెన బ్రిటిష్ కాలం నాటిది కావడంతో ఇటీవల వంతెనపై పెచ్చులు ఊడి గుంటలు ఏర్పడడంతో గ్రామస్తులు స్థానికులు రాకపోకలు సాగించడానికి ప్రమాదకరంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే బోడేప్రసాద్ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులను యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించడంతో వంతెన మరమ్మత్తు పనులు చేపట్టారు.శుక్రవారం ఆయన వంతెన మరమ్మత్తు పనులను పరిశీలించారు.కంకిపాడు వెళ్ళే భారీవాహనాలను కోమటిగుంట మీదుగా ట్రాఫిక్ మళ్ళింపు చేసారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయా ఆనంద్,లు పాల్గొన్నారు.



## కెజిబివిలో బాలికలు ఎలుకల దాడిలో గాయపడడం హృదయవిదారకం

### వైకాపా జిల్లా ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ ఆందోళన

**ఎ కొండూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం మండల కేంద్రమైన ఎ కొండూరు కస్తూర్బాగాంధీ (కెజిబివి) బాలికల వసతి గృహంలో 12మందిబాలికలపై ఎలుకలు దాడి చేసి గాయపర్చిన హృదయ విదారక సంఘటనను బైటకు పొక్కకుండా ప్రిన్సిపాల్ సిబ్బంది నిర్వాకాన్ని ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి అధ్యక్షుడు దేవినేని అవినాష్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం హాస్టల్‌ను సందర్శించి బాలికల ఆరోగ్య విషయాలపై ఆరాతీసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన బాలికలు ఈ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న బాలికల వసతి సౌకర్యాలపై ప్రిన్సిపాల్ ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఈ ప్రిన్సిపాల్ స్థానికంగా నివాసం ఉండకుండా వేరే దూర ప్రాంతంలో నివాసం ఉండడం, అలాగే మరికొందరు సిబ్బంది 3.30 గంటలకే విసన్నపేట టైమ్‌కు అందదని వెళ్లిపోవడం నైట్ డ్యూటీల విషయంలో కూడా సరిగా పనిచేయడం లేదని అవినాష్ ఆరోపించారు. ఈ జంగిల్ రాజ్ ప్రభుత్వంలో ఈ విద్యాలయం చుట్టూ చెట్లు పెరిగి అడవిని తలపిస్తోందని వైసిపి నేతలు సందర్శనకు వస్తున్నారనే విషయం తెలుసుకుని జంగిల్ క్లియర్ పనులు చేపట్టడం సిగ్గుచేటని గత వైసిపి ప్రభుత్వ పాఠశాలల, వసతి గృహాల అభివృద్ధి ఎంతో జరిగిందని నేడు కూటమి ప్రభుత్వంలో పేద విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల విద్యార్థిని విద్యార్థుల పాఠశాలలు వసతి గృహాల అభివృద్ధిని గాలికి వదిలేశారని ఈ ప్రభుత్వ విధానం పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని అవినాష్ విమర్శించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధ్యఓఉడు కాలసాని చెన్నారావు (రాడ్డు) జడ్పీటిసి మెంబర్ వై.రామచంద్రారెడ్డి, జడ్పీటిసి మెంబర్లు ఎంపిటిసి మెంబర్లు, సర్పంచ్‌లు వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు కరెంట్ అంతరాయంగల గ్రామాలు

**కంచికచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల కేంద్రం కంచికచర్ల పట్టణంలో మరియు గొట్టుముక్కల గ్రామంలో విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి నేడు అనగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కంచికచర్ల సబ్‌స్టేషన్ మరియు మొగులూరు సబ్‌స్టేషన్ మరమ్మత్తులు చేయుటకు గురించి ఈ గ్రామాలలో విద్యుత్ సప్లై అంతరాయం కలిగి ఉంటుందని కంచికచర్ల విద్యుత్ ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు కంచికచర్ల పట్నం గొట్టుముక్కల పేరకలపాడు పొన్నవరం బోడాడ నందలూరు తాటిగుమ్మి గోకరాజుపల్లి మొగులూరు చెవిటికట్లు గనిఆతకూరు బత్తినపాడు కునికనపాడు గ్రామాలలో కంరెంటు ఉండదని వినియోగదారులు గమనించవసినదిగా విద్యుత్తు ఎఈ కోరారు.

## రైతుబాజర్ కూరగాయల స్టాల్‌లకు డ్వాక్రా గ్రూపులు దరఖాస్తులు

**కంచికచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** కంచికచర్ల రైతుబజార్ నందు నూతనంగా డ్వాక్రా గ్రూపులు సంబంధించిన వారికి రైతు బజార్‌లో కూరగాయల షాపులు పెట్టుకోవడానికి, కంచికచర్ల వీరులపాడు మండలాలకు చెందిన డ్వాక్రా గ్రూపు సభ్యుల నుంచి దరఖాస్తులు కోరడమైనదని రైతు బజార్ ఎస్టేట్ అధికారి అజయ్ తెలిపారు. కావున డ్వాక్రా గ్రూపుల సభ్యులు దరఖాస్తులు చేసుకోదలచిన వారు కంచికచర్ల రైతుబజార్ నుంచి కానీ లేక గొల్లపూడి డిఎటిఎంఓ ఆఫీస్ నుంచి గాని పొందవచ్చునని తెలిపారు. వారం రోజుల లోపు అప్లికేషన్లు అందచేయవలెను. పూర్తిచేసిన అప్లికేషన్లు సబ్మిట్ చేయటానికి 20-02-2026 ఆఖరి తేదీగా నిర్ణంచడం జరిగిందని, కంచికచర్ల రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ అజెయ్ తెలియజేశారు.




## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**తిరువూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** తిరువూరు ఎన్టీఆర్ రేపటి కోసం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. తిరువూరు పట్టణంలో 42 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు 22 అంగన్వాడి కేంద్రాల్లో 13,286 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం లక్ష్యమని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రేష్మ బేగం తెలిపారు. 12 నెలల నుంచి 19 సంవత్సరాల లోపు చిన్నారులకు ఈ మాత్రలు వేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పొట్టలో నులిపురుగులు చేరితే రక్తహీనత పోషకాహార లోపం ఆకలి మందగించడం ఆకలి మందగించడం కడుపునొప్పి వాంతులు విరేచనాలు బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని రేష్మా బేగం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## విస్తృతమైన జయప్రద ఫౌండేషన్ వైద్య సేవలు : టీడీ జనార్ధన్

**వత్సవాయి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వత్సవాయిలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఆంకాలజీ క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సంబంధించిన వైద్య సేవలు అందించడం కోసం ఒమేగా అను హాస్పిటల్స్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గత వారంలో నిర్వహించిన పరీక్షలలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలలో రిపోర్టులను తెలియజేయుటకు మరియు నూతనముగా క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు చేయించుకునే వారి కోసం రెండవసారి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఇదేవిధంగా రక్తనాళాలకు సమస్యలకు సంబంధించిన హర్ష వాస్క్యులర్ సెంటర్ వారితోను ఈ ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పాలిట్ బ్యూరో సభ్యులు, జయప్రద ఫౌండేషన్ చైర్మన్ టిడి జనార్ధన్ సందర్శించారు. ఈ శిబిరంలో జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ శిబిరంలో జనరల్ వైద్య చికిత్స కొరకు 87మంది హాజరు కాగా క్యాన్సర్ పరీక్షల కొరకు సుమారు 34 మంది హాజరయ్యారు. ఈ శిబిరంలో డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ వీరేంద్ర, డాక్టర్ రాజలక్ష్మి, డాక్టర్ ఆదిత్య తదితరులు తమ సేవలందించారు. ఈ శిబిరంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రొఫెసర్ వేములపల్లి అనురాధ, ఓల రాణి, జయప్రద ఫౌండేషన్ ప్రతినిధి చెరుకూరి చాముండేశ్వరి, వత్సవాయి జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, కట్టా నరసింహారావు, పెద్ది రామారావు వత్సవాయి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సంతు గాడ్గే బాబా విగ్రహావిష్కరణకు శంకుస్థాపన

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త :** స్వచ్ఛభారత్‌కి ఆద్యుడు సంతు గాడ్గే బాబా విగ్రహావిష్కరణ శంకుస్థాపనకై భూమి పూజ కార్యక్రమం గులాబీ తోట అమరావతి వాకర్స్ పార్కు నందు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు కొండపల్లి తిరుపతిరావు (చిన్ని) గారి చేతుల మీదుగా విగ్రహ ఆవిష్కరణ కోసం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఊకోటి శేషగిరిరావు, కుందేటి వెంకటేశ్వరరావు, వల్లూరిపల్లి మధుసూదన్ రావు, పాశం సత్యం, భగవాన్ జి, రజనీకాంత్ జి, అవుటుపల్లి శివప్రసాద్ మరియు కొండపల్లి అవినాష్, కొండపల్లి వెంకటేశ్వర రావు, రచకుల శ్రీను, వీరబాబు, వీర స్వామి, కొండపల్లి అభిషేక్ శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు అలాగే తొందరలోనే విగ్రహ ఆవిష్కరణకు సహకరించి సమాజానికి వారి యొక్క గొప్పతనాన్ని చాటాలని పిలుపునిచ్చారు.



## ఆధునిక ఆవిష్కరణలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త :** ఏపీ ఈఎస్జీకాన్ 2026 సదస్సులో పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి విజయవాడ గట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఏపీ చాప్టర్ 8వ వార్షిక సదస్సు ప్రారంభం గ్యాస్ట్రోఎంటరాలజీ, హెపటాలజీ, జీఐ ఎండోస్కోపీ తదితర అంశాలపై నిపుణుల ప్రసంగాలు వైద్య రంగంలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక ఆవిష్కరణలను వైద్యులు అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డి అన్నారు. విజయవాడ గట్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏపీ చాప్టర్) 8వ వార్షిక సదస్సు "ఏపీ ఈఎస్జీకాన్ 2026" ఘనంగా నగరంలోని హోటల్ నోవోటెల్ నందు శుక్రవారం ప్రారంభమైన రెండు రోజుల సదస్సుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి చీఫ్ ప్యాట్రన్‌గా వ్యవహరించారు. ఈ సదస్సులో ఐఎస్జీ ఏపీ ఆఫీస్ బేరర్లు డాక్టర్ ఎం. కవిత, డాక్టర్ మోహన్ రెడ్డి, ఏపీ ఈఎస్జీకాన్ 2026 నిర్వాహక కమిటీ ప్రతినిధులు డాక్టర్ గోపీకృష్ణ జాలాది, రాజేష్ బత్తిని, రవిశంకర్ తాతా తదితరులు పాల్గొన్నారు.



## అమెరికా వీసా నిబంధనలలో మార్పులు

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త :** విద్యార్థి వీసాలలో 50 శాతం కోత ప్రత్యామ్నాయంగా ఈబీ5 మార్గంఅమెరికా వీసా నిబంధనలలో పెను మార్పులు సంభవించాయని అంతర్జాతీయ ఇమ్మిగ్రేషన్ అటార్నీ నడదూర్ ఎస్ కుమార్ తెలిపారు. ఈ మేరకు విజయవాడలోని వివంతా హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది భారతీయ విద్యార్థులకు జారీ చేసే ఎఫ్1 వీసాల్లో 50 శాతం తగ్గుదల నమోదైందన్నారు. హెచ్ 1బీ వీసా నిబంధనల్లో వచ్చిన మార్పులు, పెరిగిన ఫీజులు, గ్రీన్ కార్డ్ కోసం వేచి చూడాల్సిన సుదీర్ఘ కాలం దృష్ట్యా, భారతీయులకు ఈబీ5 ఇన్వెస్టర్ ప్రోగ్రామ్ ఒక సురక్షితమైన, వేగవంతమైన ప్రత్యామ్నాయంగా మారిందన్నారు.

## గౌర్మెట్ పాప్‌కార్న్‌కాకు ఐసిఏఆర్ ఐఐఎంఆర్ అవార్డు

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త :** భారతదేశంలోని అతిపెద్ద పాప్ కార్న్ కంపెనీ గౌర్మెట్ పాప్ కార్న్‌కా ప్రైవేట్ లిమిటెడ్, మొక్కజొన్న సాగు పరంగా భారతదేశం స్వీయ సమృద్ధి సాధించటంలో అందించిన తోడ్పాటుకుగానూ ఐసిఏఆర్ఐఐఎంఆర్ వ్యవస్థాపక దినోత్సవం 2026 సందర్భంగా ఇటీవల ఈ అవార్డును అందజేశారు. ఐసిఏఆర్ ఐఐఎంఆర్ మైజ్ డైరెక్టర్ డాక్టర్ హనుమాన్ సహాయ్ జాట్, గౌర్మెట్ పాప్‌కార్న్‌కా క్రాప్ ఇంటిగ్రేషన్ సీఈఓ వై యుగంధర్, గౌర్మెట్ పాప్‌కార్న్‌కా డైరెక్టర్ కె మహియాధర్ రెడ్డికి అందజేశారు.

# మంత్రి లోకేష్ గారూ..కెజిబివిలో బాలికల పై ఎలుకల దాడి పై బాధ్యత ఎవరిది

## -దేవినేని అవినాష్, వీరారెడ్డి సూటి ప్రశ్న

**ఎ కొండూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విద్యాలయాల అభివృద్ధిని గాలికొదిలేసి, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్శినీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఎన్‌టిఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ సీనియర్ నాయకుడు నరెడ్ల వీరారెడ్డి శుక్రవారం విమర్శించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పిల్లల చదువు బాధ్యత బాలికలపై ఎలుకలు దాడి చేసి గాయపర్చిన సంఘటనపై ఏ సమాధానం చెపుతారని అవినాష్ వీరారెడ్డి ప్రశ్నించారు. గత 5ఏళ్ల వైఎస్ జగన్ పాలనలో విద్యార్థుల చదువు విషయంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్ది రూపురేఖలు మార్చిన ఘనత జగన్‌దేనని అవినాష్, వీరారెడ్డి పేర్కొన్నారు. కూటమి రెండేళ్ల పాలనలో కెజిబివిలో ఏమాత్రం పట్టించుకోవడం లేదని బాలికలు వాపోయారు. అవినాష్, వీరారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పౌష్టికాహారంలో భాగంగా ఆదివారం పెట్టే చెఇకెన్ పెట్టడం లేదని, ఎలుకలు, దోమల గురించి సిఎం చంద్రబాబుకు చెప్పాల్సిన అవసరం లేదని వీరు తెలిపారు. ఈ విద్యాలయం




పరిణామాలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని తిరువూరు ఆర్డీవోకు వినతి పత్రం అందించామని అవినాష్, వీరారెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలపై విద్యార్థినీ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ళ అధ్వాన్న పనితీరుపై నిరంతరం పోరాటం చేస్తూ టిడిపి కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామని అవినాష్, వీరారెడ్డి హెచ్చరించారు.

# బీసీ పారిశ్రామికవేత్తలకు కూడా అన్ని రకాల పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలి : కేశన శంకరరావు

**మంగళగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** అనాదిగా వెనుకబడిన తరగతులకు చెందిన బీసీలు అన్ని రంగాలలో అన్ని విధాల వెనక్కు నెట్టబడ్డారని, నేటి ఆధునిక యుగంలో ఇప్పుడిప్పుడే ముందుకొస్తున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అన్ని రకాల పరిశ్రమలు నెలకొల్పుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించాలని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. ఈరోజు అమరావతి సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు రాష్ట్ర నాయకులు పూర్ణచంద్రరావులతో ప్రభుత్వ పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్ యువరాజ్ ను కలిసి ఆ మేరకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సచివాలయ మీడియాతో కేసన మాట్లాడుతూ, గతంలో తమ సంఘం విజ్ఞాపనను మన్నించి వెనుకబడిన తరగతులకు చెందిన బిసి పరిశ్రమాధిపతులకు ఎస్సీ ఎస్టీలతో పాటు పెట్టుబడి రాయితీ కల్పించారన్నారు. మొత్తం పెట్టుబడిలో 45 శాతం రాయితీ కల్పించినందుకు ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆపరేషన్ గైడెన్స్ జి.ఓ.ఎమ్.ఎస్ నెం:28 ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ డిపార్ట్మెంట్ ది:25022025 ఇచ్చి ఉన్నారు. అందులో వెనుకబడిన తరగతుల వారికి ఎస్సీ ఎస్టీలకు వలెనే అనర్హత జాబితా అనుబంధం 1 అనుబంధం3తిలలో న్యాయం చేయలేదు. పరిశ్రమల యూనిట్ల అనుబంధం1, అనుబంధం 3తి అనర్హత జాబితాల నుండి ఎస్సీ ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు మినహాయింపునిచ్చి, వారు అన్ని రకాల యూనిట్లను నెలకొల్పుకొనుటకు



వీలుగా అర్హత కల్పించారు. అదేవిధంగా బీసీ పారిశ్రామికవేత్తలను కూడా అనర్హత జాబితాల నుండి మినహాయించి అన్ని రకాల యూనిట్లను నెలకొల్పుకునే అర్హత కల్పించాలన్నారు. ఈ విషయమై తమరి పరిశ్రమల శాఖ ద్వారా ప్రభుత్వానికి సిఫారసు చేసి బీసీ పారిశ్రామికవేత్తల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ ను శంకరరావు కోరారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**తిరువూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** తిరువూరు తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిరువూరు పట్టణంలో గల 3,6,8,9,14,18 వార్డులలో నూతనంగా విశాలాంధ్ర రోడ్డుకు నిర్మాణం కానున్న నిర్మిస్తున్న సీసీ రోడ్ల భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఆర్గానిక్ సర్టిఫికేషన్ చైర్మన్ శావల దేవదత్, నియోజకవర్గంలో గల సీసీ రోడ్ల నిర్మాణానికి 100 కోట్లు మంజూరవ్వగా దాదాపు పనులు పూర్తయ్యాయని వెల్లడించిన దేవదత్ రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వంలో సుపరిపాలన కొనసాగుతుందని వెల్లడించిన దేవదత్ ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ హుస్సేన్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్



జీడిమల్ల సత్యవతి, ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ (కిట్టు) పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ దుబ్బాకు వెంకటేశ్వరరావు, శివాలయం చైర్మన్ జంగాల మురళి, ప్రసాద్, రాష్ట్ర లీగల్ సెల్ టీడీపీ నాయకులు సంకురాత్రి జనార్దన్ మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగళగిరిలో మెగా జాబ్ మేళాకు విశేష స్పంద

## -15 కంపెనీల ప్రతినిధులు హాజరు,344 మంది ఉద్యోగాలకు ఎంపిక

**మంగళగిరి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** మంగళగిరి పట్టణంలోని ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరంలా మారిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై మెగా జాబ్ మేళాను వీటిజేఎం ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. 15 కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటి ఆధారంగా కంపెనీల్లో రూ.10 వేల మొదలుకొని రూ.50 వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 344 మందిని ఎంపిక చేసి నియామక ఉత్తర్వులను కూటమి నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె. సంజీవరావు మాట్లాడుతూ 15 కంపెనీల ద్వారా సుమారు 344 ఉద్యోగావకాశాలు కల్పించడమైనదని, యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మంచి భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. వీటిజేఎం ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల డా. గోదావర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ మంగళగిరిలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో



యువతి యువకులు తమ నైపుణ్యాల ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం ద్వారా అందించవలసిన శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకుని తమ నైపుణ్యాలలో మెరుగుపరుచుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు. యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ సహకారంతో మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, స్కిల్ డెవలప్మెంట్, ఎంప్లాయిమెంట్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తిరువూరు డిపో నుండి పత్యేక బస్సులు

**తిరువూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఏపీఎస్ఆర్టీసీ తిరువూరు డిపో వారిచే 15న ఆదివారం శివరాత్రి మహా పర్వదిన సందర్భంగా శైవ క్షేత్రములైన గుట్టపాడు, నీలాద్రి దేవాలయములకు ప్రత్యేక బస్సులు నడపబడుచున్నవి. వేకువజామున 4.30 గం॥ నుండి ప్రతి 20 నిమిషములకు ఒక బస్సు తిరువూరు బస్టాండ్ నుండి బయలుదేరును. గుట్టపాడుకు రూ.20/-, నీలాద్రికి రూ.50/-లు టికెట్ ధర నిర్ణయించడమైనదని, ఈ సదవకాశాన్ని తిరువూరు ప్రాంత భక్త ప్రయాణికులు వినియోగించుకోవలసినదిగా తిరువూరు డిపో మేనేజర్ మేనేజర్ ఏ.సుబ్రహ్మణ్యం తెలియచేసినారు.

# దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి : బయోలజిస్ట్ కామేశ్వరరావు

**విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:** నగరంలో దోమల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు కోరారు. ఫ్రైడే డ్రై డే సందర్భంగా ఎల్‌బిఎస్ నగర్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఆయన అవగాహన ప్రదర్శనలు



నిర్వహించారు. దోమల లార్వాను గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. అధికారులు మాట్లాడుతూ దోమల పెరగకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలన్నారు. తమ ఇళ్ళలోని పాత్రలు,ఇతర వస్తువులు,ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. కార్పొరేషన్ పరంగా దోమల నిరూ ్మలనకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఎంఒ డాక్టర్ సునీల్,యుపిహెచ్‌సి వైద్య అధికారి డాక్టర్ రాజు,సబ్ యూనిట్ అధికారి రామచంద్రారెడ్డి,శానిటరీ ఇనస్పెక్టర్లు,మలేరియా సిబ్బంది,విఎన్ఎంలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# టీ 20 ఐసీసీ పురుషుల ప్రపంచ కప్ భాగస్వామిగా యాక్సిస్ మ్యాక్స్ లైఫ్

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త :** టీ 20 ఐసీసీ పురుషుల ప్రపంచ కప్ భాగస్వామిగా యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ స్టార్ స్పోర్ట్స్ ప్రముఖ జీవిత బీమా సంస్థ యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ రాబోయే ఐసీసీ ప్రపంచ కప్ 206 భారతదేశపు పురుషుల టీ20 2026 ప్రపంచ కప్‌లో అసోసియేట్ పార్ట్‌నర్‌గా స్టార్ స్పోర్ట్స్ అమూల్ క్రికెట్ లైవ్‌తో హై ఆక్టేన్ భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ భాగస్వామ్యం బ్రాండ్‌ను ప్రపంచంలోనే అత్యంత ఎదురుచూస్తున్న క్రికెట్ బ్లిట్జ్‌క్రీగ్‌కు కేంద్రంగా ఉంచుతుందని, యాక్సిస్ మ్యాక్స్ లైఫ్ డైరెక్టర్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రాహుల్ తల్వార్ తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో,పట్టుదలతో,ప్రణాళికతో విద్యను అభ్యసించాలి

**వత్సవాయి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీలను ఫౌండేషన్ చైర్మన్ టిడి జనార్ధన్ అందజేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో, ప్రణాళికతో విద్యార్థులు విద్యను అభ్యసించాల్సిందిగా కోరారు. విద్యార్థులకు కావలసిన భోజనశాలను తాము ఏర్పాటు తెలుసుకున్నారు. విద్యార్థులకు కావలసిన వసతులను సమకూరుస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ది రామారావు, చిత్తూరు రమేష్, కట్టా వేణు, చెన్నా బాలకృష్ణ, చెన్నై బాలకృష్ణ, ఉప్పుగళ్ల వెంకటేశ్వర్లు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అనిత, గురుకుల




చేస్తామని, అలాగే ఈ ఏడాది నుండి 10వ తరగతి పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు బంగారు, వెండి పతకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో నెలకొని ఉన్న బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం గురుకుల పాఠశాల సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి పాఠశాల ప్రిన్సిపాల్ జరీనా, చిరుమామిళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెవెన్యూ సమస్యల పైన ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న తాసిల్దార్ వెంకటేశ్వరరావును టిడి జనార్ధన్ ఘనంగా సన్మానించారు.

# తపాలా శాఖతో ఎన్ఎస్ఈఐఎల్ అవగాహన ఒప్పందంపై సంతకాలు

**విజయవాడ, జనవరి 13, ప్రభాతవార్త :**

అంత్యోదయ దృష్టిని సాకారం చేసే దిశగా క్యూలోని చివరి వ్యక్తిని కూడా అభివృద్ధి మార్గంలోకి తీసుకురావడం మరియు 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణ లక్ష్యంతో, భారత ప్రభుత్వం కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖకు చెందిన తపాలా శాఖ మరియు భారతదేశపు అతిపెద్ద రియల్‌టైమ్ ఆర్థిక ఎకోసిస్టమ్ అయిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిసి ఎన్ఎస్ఈ ఎమ్ఎఫ్ ప్లాట్‌ఫారమ్‌లో భాగస్వామ్యానికి అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ కార్యక్రమానికి, ఆశిష్‌కుమార్ చౌహాన్, మేనేజింగ్ డైరెక్టర్ సిఇఒ సమక్షంలో అవగాహన ఒప్పందంపై మనీషా బన్సాల్ బాదల్, జనరల్ మేనేజర్ సిటిజన్ సెంట్రిక్ సర్వీసెస్ రూరల్ బిజినెస్, తపాలా విభాగం మరియు శ్రీరామ్ కృష్ణన్, చీఫ్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ సంతకం చేశారు.

# కోటప్పకొండలో జరుగు అన్నదానానికి నిత్యవసరాలు అందజేత

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** కోటప్పకొండ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమానికి



భక్తులు, దాతలు బియ్యం, పప్పులు, నూనె, కూరగాయల వంటి నిత్యవసర వస్తువులను విరివిగా అందజేశా రు. పల్నాడు జిల్లాలోని ఈ పుణ్యక్షేత్రంలో జరిగే అన్న దానానికి దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది, అలాగే అధికారుల పర్యవేక్షణలో భక్తులకు తాగునీరు, పాలు, బిస్కెట్లు వంటి వసతులు కల్పిస్తున్నారు. మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామం ముట్లూరు శ్రీ స్వామి వివేకానంద యూత్ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో కోటప్పకొండలో జరుగునున్న మహా అన్నదాన కార్యక్రమానికి నాలుగు టన్నుల బియ్యం , లక్ష రూపాయలు నగదు, నిత్యవసర సరుకులు మరియు కూరగాయలు అందివ్వడం జరిగిందని స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు గోగునేని కళ్యాణ్ చక్రవర్తి



శుక్రవారం తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమానికి గ్రామంలో నగదు, నిత్యావసరాలు సేకరించేందుకు చొరవ చూపిన భక్తులను స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. గ్రామానికి చెందిన భక్తులు, గ్రామస్తులు రేషన్ బియ్యం,నిత్యవసర సరుకులతో ఎనిమిది ట్రాక్టర్లలో బయలుదేరి కోటప్పకొండ పుణ్యక్షేత్రానికి తరలి వెళ్లినట్లు కళ్యాణ్ చెప్పారు. ప్రతి ఏటా మా గ్రామము నుంచి భక్తులు తమకు తోసిన సహాయ సహకారాలు ఈ మహా అన్నదాన కార్యక్రమానికి అందివ్వటం జరుగుతుందని తెలియజేశారు.

# భూముల రీసర్వే పై రైతులకు ముందుగా తెలియజేయాలి

## -తహాశీల్దార్ సిద్దార్ధ

**కొల్లిపర,పిబ్రవరి 13 ప్రభాతవార్త:** భూముల రీసర్వేపై రైతులకు ముందుగా తెలియ జేయాలని తహాశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు. శుక్రవారం స్థానిక తహాశీల్ధార్ కార్యాలయంలో విఆర్ వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించాలన్నారు. మండల గ్రామాల ప్రజల నుంచి ఎటువంటి సమస్యలు రాకుండా చూచు కోవాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న భూముల రీ సర్వేపై రైతులకు అవగాహన



ఒలు,విలేజ్ సర్వేయర్లతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ భూములను రీసర్వే చేసేటప్పుడు తప్పనిసరిగా సంభంధిత రైతులు పంట పొలాల వద్ద ఉండేవిధంగా చూడాలన్నారు. గ్రీవెన్స్ ద్వారా కలిగించాలన్నారు. విర్ఒలు..విలేజ్ సర్వేయర్లు ప్రజలకు అందుబాటులో ఉండి వారి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. సమావేశంలో డిప్యూటి తహాశీల్ధార్ రాజేష్, మండల సర్వేయర్ హరికృష్ణ, ఆర్ఐ వంశీకృష్ణ పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి

## -మండల వైద్యాధికారి నేహ

**కొల్లిపర,పిబ్రవరి 13 ప్రభాతవార్త:** గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి నేహ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చివలూరులో వైద్యాధికారులు పామిలీ



ఫిజీషియన్ కాన్సెప్ట్ నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా నేహ మాట్లాడుతూ నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోకూడదన్నారు. ధీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ..షుగర్ ఉన్నవారు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ రమ్య,ఎఎన్ఎమ్ మున్నీసాబేగమ్,డీఈవో బొమ్ము కోటిరెడ్డి,ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారై మిత్రమండలి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ, పాలు, తాగునీరు పంపిణీ

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఈనెల 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా యుఎస్ఏ ఎన్నారై మిత్రమండలి ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత మజ్జిగ, పాలు, త్రాగునీరు అందించనున్నట్లు ఉప్పుటూరి ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, ప్రముఖ ఎన్ఆర్ఐ ఉప్పుటూరి రామ్ చౌదరి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రామ్ చౌదరి మాట్లాడుతూ..మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా పల్నాడు జిల్లాలోని అమరావతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు 6వందల లీటర్ల పాలు, పది వేల మజ్జిగ ప్యాకెట్లు, పదివేల వాటర్ బాటిళ్లతో పాటు బిస్కెట్ ప్యాకెట్లు



కూడా అందజేయనున్నట్లు వివరించారు. వాలంటీర్స్ తో పైవాటిని భక్తులకు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అమరావతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, పాలు, మజ్జిగ, బిస్కెట్స్ ప్యాకెట్లను అందిస్తున్నట్లు చెప్పారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అమరావతి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులందరికీ మంచి జరగాలని, పూజా కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నృత్య కళాభారతి 27వ వార్షికోత్సవాలు

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరం వేదికగా నృత్య కళాభారతి నిర్వాహకులు ఎన్.బాలు,నవ్యశ్రీ దంపతుల నిర్వహణలో 27వ వార్షికోత్సవాలు ఆదివారం (ఫిబ్రవరి 15) నిర్వహించనున్నట్లు నాట్య విజ్ఞాన్ ఎన్.బాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా 76మంది నర్తకీమణులతో అద్భుతమైన కూచిపూడి నాట్యప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,కూచిపూడి అధ్యాపకులు నాట్యశిఖామణి మట్టుపల్లి విశ్వం ను సన్మానిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నవ్యశ్రీ పాల్గొన్నారు. అందరూ ఆహ్వానితులేనని కళాకారులు,కళాభిమానులు, కళాపోషకులు అందరూ పాల్గొని కళాకారులను ఆశీర్వదించాలని కోరారు.

# ముస్లిం ఉద్యోగులకు ఒక గంట ముందస్తు వెసులుబాటు : తెదేపా మండల అధ్యక్షులు మర్రి

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఈ నెల 16 నుంచి మార్చి19వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లీం ఉద్యోగుల ప్రార్థనల నిమిత్తం సాయంత్రం పనివేళం ముగింపుకు ఒక గంట ముందుగా వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావు ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ..ఈ వెసులుబాటు ప్రతి ముస్లీం ప్రభుత్వ ఉద్యోగి, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బందితో సహా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత ప్రభుత్వ శాఖల విభాగాధిపతులు, జిల్లా కలెక్టర్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులు మినహా, రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు తమ మతపరమైన ఆచారాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించుకునేలా మానవతా పరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముస్లింల పక్షపాతి అని నిరూపించుకున్నడని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, వారి భావోద్వేగాలు, సంప్రదాయాలను గౌరవిస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల ఆనందం వ్యక్తంచేశారు. మైనారిటీల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని తెలియజేశారు.



# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** నేడు జరుగనున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భీమినేని వందనాదేవి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్లపల్లి వాణి, వట్టిచెరుకూరు మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు మర్రి సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన వందనాదేవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నేటి సాయంత్రం నాలుగున్నర గంటలకు గుంటూరు అరండల్ పేట 5వ లైన్లోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మరియు జనసేన మరియు బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, కార్యవర్గ సభ్యులు, నీటి సంఘాలు, సొసైటీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ముఖ్య నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన 108సిబ్బంది

**కొల్లూరు, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :** ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పని చేస్తున్న ఈయంటి మరియు పైలెట్‌లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం అప్పటి జీతనంకు అదనంగా ప్రతి ఒక్క ఉద్యోగికి నెలకు రూ.2వేలు పెంచారు. ఇది కాకుండా 5,10సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకొన్న, వారికి తర్వాత నెల నుండి పెరిగిన జీతం అందే విధంగా చేశారు.




108అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను ఉద్యోగులు అందరూ హర్షిస్తున్నారు. ఈనెల నుండి పెరిగిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 108ఉద్యోగులు అందరూ సీఎం చంద్రబాబునాయుడు, మరియు భవ్య సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సిబ్బంది మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆపదలో ఉన్న వారికి మెరుగైన సేవలు అందించి ప్రభుత్వానికి మరియు భవ్య కంపెనీ వారికి మంచి పేరును తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరి సుజాత, మేకతోటి ప్రసన్న, కృష్ణమోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# 15న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 18సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈ ఆదివారం 15వ తేది ఉదయం 11గంటలకు సంస్థ కార్యాలయంలో యోగా,ధ్యానం,ప్రాణాయామంలతో ఆరోగ్యం అన్న అంశంపై సభ నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. రోగ్యసభలో ప్రముఖ యోగాచార్యులు ప్రొఫెసర్ కె.కొండయ్య,ప్రొఫెసర్ గుంటుపల్లి సాంబశివరావు,అవగాహన యోగా కేంద్ర అధ్యక్షులు అచ్యుత ఇందుశేఖర్‌లు పాల్గొంటారన్నారు. ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

